రైతులందరికీ రుణమాఫీ చేయాలి

జూలూరుపాడు, జూలై 25: తమ సంఘం పరిధిలోని రైతులందరికీ రుణ మాఫీ వర్తింపజేయాలని కోరుతూ డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకు స్థానిక సహకార సంఘం అధ్యక్షుడు చీమలపాటి భిక్షం వినతి పత్రం ఇచ్చారు. డీసీసీబీ జూలూరుపాడు బ్రాంచీని గురువారం దొండపాటి సందర్శించారు. ఆయనను చీమలపాటి కలిసి, రైతుల సమస్యలను వివరించారు. తమ సంఘం కార్యాలయం నుంచి 3,964 మంది రైతులు రూ.లక్ష లోపు వ్యవసాయ రుణాలు తీసుకున్నారని చెప్పారు. వారిలో 773 మందికి మాత్రమే రుణ మాఫీ అందిందని చెప్పారు. డైరెక్టర్లు యల్లంకి సత్యనారాయణ, చేపలమడుగు రాంమూర్తి, లకావత్ హేమ్లా, బ్రాంచ్ మేనేజర్ మానస, అసిస్టెంట్ మేనేజర్ శ్వేత, సూపర్‌వైజర్ నరేష్, సీఈవో రమణారెడ్డి పాల్గొన్నారు.

జూలూరుపాడు: డీసీసీబీ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న చీమలపాటి భిక్షం

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జూలై 25: బ్యాంకులు, సొసైటీల్లో రైతులు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసేలా చూడాలని కోరుతూ డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకు గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్‌రావు వినతిపత్రం ఇచ్చారు. డీసీసీబీ స్థానిక బ్రాంచీని గురువారం దొండపాటి సందర్శించారు. బ్యాంక్ లావాదేవీల వివరాలను మేనేజర్ మమత నుంచి తెలుసుకున్నారు. ఆయనకు బోయినపల్లి సుధాకర్‌రావు వినతి పత్రం ఇచ్చారు. రైతుల సమస్యలను వివరించారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

పాల్వంచ రూరల్, జూలై 25: డీసీసీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావును డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు గురువారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సన్మానించారు. డీసీసీబీ స్థానిక బ్రాంచ్ మేనేజర్ స్వప్న, సూపర్‌వైజర్ సురేష్, సొసైటీ సభ్యులు బుడగం రామమోహన్‌రావు, కనగాల నారాయణరావు, పాపారావు, ఎర్రంశెట్టి మధుసూధన్‌రావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, జూలై 25: కొత్తగూడెంలోని సహకార బ్యాంకును డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. ఆయనను సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు సన్మానించారు. కొత్తగూడెం సొసైటీలోని రైతులందరికీ రుణ మాఫీ జరిగేలా చూడాలని కోరారు. డీసీసీబీ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ శాంతి రాగమయి, సూపర్‌వైజర్ విక్రంబాబు పాల్గొన్నారు.

'పెదవాగు'కు మరమ్మతులు చేపట్టండి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (నమస్తే తెలంగాణ) : పెదవాగు ప్రాజెక్టు ఆనకట్ట మరమ్మతు పనులను సత్వరమే చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ అధికారులను ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు నీరందించే విధంగా పనులు చేపట్టాలని, మరమ్మతుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు తాత్కాలిక మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మంత్రి కోరగా.. నిధులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద పంటల సాగుకోసం తాత్కాలిక మరమ్మతులు చేపట్టి సాగు నీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను తుమ్మల ఆదేశించారు.

ప్రభుత్వ ఐటీఐని సందర్శించిన కలెక్టర్

కొత్తగూడెం సింగరేణి, జూలై 25: కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐని కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం సందర్శించారు. సమస్యలు, కావాల్సిన వసతుల వివరాలను తెలుసుకున్నారు. సిబ్బంది, టెక్నికల్ సిబ్బంది, ఆఫీస్ సబార్డినేట్ కొరత ఉందని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరగా కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీవో

పర్ణశాల, జూలై 25: వర్షాకాలంలో వచ్చే వరదల పట్ల లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం గోదావరి వరద ప్రభావం ఉన్న పర్ణశాలలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. మండలానికి విచ్చేసిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందంతో వరద లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి గతంలో వచ్చిన వరదల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసీల్దార్ మణిధర్, ఆర్ఐ ఆదినారాయణ రేవుని పరిశీలించారు.

మాట్లాడుతున్న ఆర్డీవో దామోదర్‌రావు

బోనం.. ఘనం

ఇల్లెందు రూరల్, జూలై 25: పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని దండు సారయ్య(సారిక) ఆధ్వర్యంలో గురువారం ఆషాఢ, శ్రావణమాస బోనాలను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు మడత వెంకట్‌గౌడ్ ప్రారంభించారు. ఏక్తా హౌజ్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్: బోనాలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

కొత్తగూడెం అర్బన్‌లో..

కొత్తగూడెం అర్బన్, జూలై 25: కొత్తగూడెంలోని బూడిదగడ్డలో ఉన్న శ్రీమహంకాళి అమ్మవారి ఆషాఢమాస బోనాల జాతర రెండోరోజు గురువారం కొనసాగింది. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ సాగు ద్వారా ఆదా

బూర్గంపాడు, జూలై 25: డ్రమ్ సీడ్ ద్వారా సాగు చేస్తే ద్వారా రైతులకు సుమారు 5 నుంచి 7 వేలు వరకు అదనపు ఆదాయం వస్తుందని వ్యవసాయాధికారి అధికారి మురళీకృష్ణ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని కొమ్మునగిరిపేట గ్రామంలో ఐటీసీ ఎంఎస్‌కే, మైరాడ సంస్థ ఆధ్వర్యంలో డ్రమ్‌సీడర్ ద్వారా సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. నకిరిపేట గ్రామానికి చెందిన మడకం స్వప్న అనే రైతు తన మూడు ఎకరాల పొలంలో డ్రమ్ సీడ్ ద్వారా వరి సాగును పరిశీలించారు. ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అజయ్, ఐటీసీ అధికారి గీత, సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్తగా ఉండండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి

పాల్వంచ రూరల్, జూలై 25: సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రతలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి రమణారావు కోరారు. మండలంలోని ఉల్వనూరు బంజర సమీపంలోగల గౌత్తికోయల చిరుతానిపాడును గురువారం సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరీక్షించి, మందులు ఇచ్చారు. ఎంపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి నరేష్, వైద్య సిబ్బంది యశోద తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్' సీఎండీకి సన్మానం

పాల్వంచ, జూలై 25: ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా విధులు చేపట్టిన రోనాల్డ్ రోజ్‌ను తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 అధ్యక్షుడు ఎంఏ వజీర్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం హైదరాబాద్ విద్యుత్ సౌధలో కలిశారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వివరించి, ఆ తర్వాత సన్మానించారు. రాధాకృష్ణ, కుమారస్వామి, విజయ్‌కుమార్, అబ్దుల్ తకీ, దానం నరసింహారావు, లవకుమార్, నరసింహారెడ్డి, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

సారపాక, జూలై 25: సారపాక మసీద్ రోడ్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఆధార్‌నమోదు కేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు.

వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేట టౌన్, జూలై 25: వివాహితను వేధించిన భర్త, అతని కుటుంబీకులపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాలు.. పట్టణంలోని ముస్లిం బజార్‌కు చెందిన ఎస్‌కె.జరీనాబేగానికి 22 ఏళ్ల క్రితం పాల్వంచ మండలం వడ్లగూడెం గ్రామస్తుడు నయీమ్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కొన్నాళ్ల నుంచి ఆమెను భర్తతోపాటు అతడి తండ్రి జానీమియా, సోదరుడు రహీమ్, ఆడపడుచు రిహానా, ఆమె భర్త ఖలీమ్ కలిసి అదనపు కట్నం కోసం తరచూ వేధిస్తున్నారు. దీనిని భరించలేని జరీనాబేగం.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె భర్తతోపాటు ఇతర కుటుంబీకులపై కేసు నమోదైంది. ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడికి విద్యుదాఘాతం

కొత్తగూడెం అర్బన్, జూలై 25: కొత్తగూడెం మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న ఎలక్ట్రీషియన్ దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన గురువారం 12వ వార్డులోని సీఆర్‌పీ క్యాంపులో వీధి దీపాలకు మరమ్మతులు చేస్తుండగా షాక్ తగిలింది. సిబ్బంది ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

చెరువులకు రక్షణగా ఇసుక బస్తాలు

అశ్వారావుపేట టౌన్, జూలై 25: భారీ వర్షాలు– వరదల నేపథ్యంలో చెరువుల కట్టల రక్షణ కోసం ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచుతున్నట్లు ఇరిగేషన్ డీఈ కృష్ణ, ఏఈ కృష్ణ తెలిపారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఇసుక బస్తాలను పంచాయతీ కార్మికులు, లస్కర్‌లు కలిసి వాహనాల్లో చెరువులు, పంట కాలువల వద్దకు తీసుకెళ్లారు. దీనిని డీఈ, ఏఈ పర్యవేక్షించారు. పంచాయతీ ఈవో గజవెల్లి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈతవాగుపై వంతెన నిర్మించాలి

చర్ల, జూలై 25: మండల కేంద్రం చర్ల నుంచి లింగాపురం, కొత్తపల్లి, గొంపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో ఉన్న ఈతవాగుపై హైలెవల్ వంతెన నిర్మించాలని కోరుతూ గురువారం ఆర్‌డీవో రామోదర్‌రావుకు న్యూడెమోక్రసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అధిక వర్షాలు, గోదావరి వరదలు సంభవించినప్పుడు ఈతవాగు పొంగి ఈ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని పేర్కొన్నారు. నాయకులు ముసలి సతీశ్, కారం సురేశ్, శ్యామసుందర్, సాంబ, ప్రసాద్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సీఆర్‌పీఎఫ్ బెటాలియన్

చర్ల, జూలై 25: సీఆర్‌పీఎఫ్ 141బెటాలియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం తహసీల్దార్ మొగిలి శ్రీనివాసరావు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిన సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ 141అధికారులు, సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులు

టేకులపల్లి, జూలై 25: మండలంలోని మొత్తం 36 పంచాయతీలకుగాను 21 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. వారి స్థానంలో వచ్చిన కార్యదర్శులు గురువారం ఎంపీడీవో రవీంద్రరావును కలిసి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. వీరంతా శుక్రవారం విధుల్లోకి వెళ్తారు.

గిరిజన విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

భద్రాచలం, జూలై 25: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు మంచి పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ అన్నారు. గురువారం గిరిజన భవన్‌లో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కుక్‌లు, కామాటీలకు గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ శరత్, ఐటీడీఏ పీవో బీ రాహుల్ ఆదేశాలమేరకు వంటల తయారీ, పరిసరాల పరిశుభ్రత,వంటపాత్రల శుభ్రతపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట చేసేటప్పుడు వ్యక్తిగతశుభ్రత పాటించాలని, బియ్యం,కూరగాయలను పరిశుభ్రంగా కడిగి వంటచేసి, విద్యార్థులకు వడ్డించాలన్నారు. ఉదయం తయారు చేసిన ఆహారం మిగిలిపోతే దానిని మధ్యాహ్నం గానీ, సాయంత్రం గానీ పిల్లలకు పెట్టవద్దన్నారు. ఎప్పటికప్పుడు తాజాగా వండి పెట్టాలని తెలిపారు. అనంతరం శిక్షణకు వచ్చిన వారితో డీడీ, అదనపు డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజ్‌కుమార్ కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఏటీడీవోలు అశోక్, చంద్రమోహన్, రాధా, హెచ్ఎంలు నర్సింహారావు, అరుణకుమారి, సుభద్ర నరేందర్, వార్డెన్లు లక్ష్మి, అనిత్, వెంకట్, కరణ్, సర్వేశ్వరరావు, నాలుగో తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఎంహెచ్‌వో రాజ్‌కుమార్

మొక్కలు నాటిన సింగరేణి డైరెక్టర్లు

రామవరం, జూలై 25: వృక్షారోపన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకే వోసీలోని 900ఆర్‌ఎల్ వెస్ట్ సైడ్ డంప్ ఏరియాలో జీఎం శాలెం రాజు ఆధ్వర్యంలో డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి గురువారం మొక్కలు నాటారు. డీఎఫ్‌వో కిష్టాగౌడ్, ఎఫ్‌డీవో కోటేశ్వరరావు, జీఎం జీవీఎన్ గణపతి, ఏజీఎం వివేక్‌బాబు, ఎస్‌వో టు జీఎం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జూలై 25: జేకే 5 ఉపరితల గనిలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి అధికారులు మొక్కలు నాటారు. ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్, డీఎస్పీ చంద్రభాను, ఎఫ్‌డీవో వెంకన్న, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎస్‌వో టు జీఎం మల్లారపు మల్లయ్య, పీవో బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, పర్యావరణ అధికారి ధనుంజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

మణుగూరు టౌన్‌లో..

మణుగూరు టౌన్, జూలై 25: వృక్షారోపన్ అభియాన్ వన మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఓసీలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్ గురువారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధికారులు శ్యామ్ సుందర్, వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, శ్రీనివాసాచారి, వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, శేషగిరిరావు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నా యకులు సాయి ప్రకాశ్, కృష్ణంరాజు, సీఎంఓఏఐ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రాజేశ్వరరావు, భాస్కర్‌రావు, అవినాష్, శ్రీనివాసరావు, ప్రవీణ్, సాయిల సురేశ్, కల్యాణ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పులబాధతో యువ రైతు ఆత్మహత్య

అన్నపురెడ్డిపల్లి, జూలై 25: సాగులో దిగుబడి రాక.. వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెందిన ఓ యువ రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యువ రైతు మునగాల అశోక్(33) 15 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మూడేళ్లుగా సొంత ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తున్నాడు. ఏటా వరి సాగులో సరైన దిగుబడి రాకపోవడం.. వ్యవసాయంలో నష్టం రావడం.. సాగు కోసం చేసిన అప్పులు పెరిగిపోవడంతో కుటుంబ పోషణ భారమైంది. ఈ క్రమంలోనే మద్యానికి బానిసయ్యాడు. దీంతో అప్పు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక మంగళవారం ఇంట్లో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అశోక్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నాయి. యువ రైతు మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

మునగాల అశోక్ (ఫైల్)

మండల పరిషత్ పాలకవర్గానికి సన్మానం

అశ్వారావుపేట టౌన్, జూలై 25: మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ఆగస్టు 5వతో ముగియనుంది. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను ఎంపీడీవో జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, తహసీల్దార్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పార్కు త్వరలో సిద్ధం

ఇల్లెందు రూరల్, జూలై 25: ఇల్లెందులోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పార్కు అన్ని హంగులతో సిద్ధమవుతున్నది. ఇక్కడి పనులను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. దీనిని త్వరలోనే ప్రారంభానికి సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. కౌన్సిలర్ కడకంచి పద్మ, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, డీఈ నవీన్, ఏఈ కుమారస్వామి, వర్క్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, ఇంజినీర్ అత్తహర్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఇంటింటి సర్వే

అశ్వాపురం, జూలై 25: మండలంలోని నెల్లిపాక పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో జిల్లా మాతశిశు ఆరోగ్యశాఖాధికారి వైద్యులు చైతన్య, ప్రభుత్వ వైద్యాధికారి సంకీర్తన, వైద్యసిబ్బంది గురువారం ఇంటింటి సర్వే నిర్వహించారు. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం తదితర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుని అవసరమైన వారికి చికిత్సలు నిర్వహించి మందులు అందజేశారు.

డీఏవో పర్యటన

పాల్వంచ, జూలై 25: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి(డీఏవో) బాబురావు గురువారం పాల్వం చ మండలం/పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. రుణ మాఫీ వివరాలను డీసీసీబీ మేనేజర్ నుంచి తెలుసుకున్నారు. లక్ష్మీగణపతి ఎరువుల షాపును తనిఖీ చేశారు. ఏడీఏ లాల్ చంద్, ఏఈవో విజయభాను పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, జూలై 25: భద్రాచలం దివ్యక్షేత్రంలో గురువారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాతం పలికి ఆ రాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం నిత్య పూజలను జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్య సన్నిధిలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ

భద్రాచలం, జూలై 25: భద్రాచలం సీతా రామచంద్ర స్వామిని గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డీఆర్ అభిషేక్ గౌడ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ఆయన ధ్వజ స్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఉపాలయాలను సందర్శించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు ఆయనకు లక్ష్మీ తాయారమ్మ సన్నిధిలో వేదాశీర్వచనం చేసి, స్వామి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఆయన వెంట ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్య సన్నిధిలో డీఆర్ అభిషేక్ గౌడ

జేఎన్‌టీయూలో బ్రిలియంట్ విద్యార్థినికి సీటు

సారపాక, జూలై 25: సారపాకలోని బ్రిలియంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన నిమ్మల బిందు ఎంసెట్‌లో ప్రతిభ కనబర్చి హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ విభాగంలో సీటు సాధించిందని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్‌ఆర్ గురువారం తెలిపారు. బిందును బీఎన్‌ఆర్, అధ్యాపకులు అభినందించారు. బ్రిలియంట్ విద్యాసంస్థల్లో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది కాంపిటేషన్ పరీక్షలకు సిద్ధం చేస్తూ జేఎన్‌టీయూ, నవోదయ, సైనిక్, ఏకలవ్య వంటి విద్యాసంస్థల్లో సీట్లు లభించడం ఎంతో సంతృప్తి కలుగుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలన్నదే మా విద్యాసంస్థల లక్ష్యమన్నారు.

నిమ్మల బిందు

'ఇంటింటా ఇన్నోవేటర్' దరఖాస్తులకు ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, జూలై 25: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా 'వాక్ ఫర్ ఇన్నోవేషన్' పేరుతో ఆవిష్కర్తల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వారు తమ వినూత్న ఆవిష్కరణలను, ప్రతిభను చాటుకునేందుకు ఇదొక చక్కటి వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆవిష్కరణల ఫొటోలు-4, ఆవిష్కర్త పేరు, ఫోన్ నంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం/పట్టణం/మండలం, జిల్లా తదితర వివరాలతో ఆగస్టు 3వ తేదీ వరకు 91006 78543 సెల్ నంబర్‌కు వాట్సాప్ చేయాలని కోరారు.

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

భద్రాచలం, జూలై 25: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల మణుగూరు, మిట్టగూడెంలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బీ రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం 7901097698, 9676303239 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఐసీడీఎస్‌లో బదిలీలు

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (నమస్తే తెలంగాణ): ఐసీడీఎస్ భద్రాద్రి జోన్ పరిధిలో ఉద్యోగులు బదిలీ అయ్యారు. వీరిలో సీనియర్ అసిస్టెంట్లు, గ్రేడ్-1,గ్రేడ్-2 సూపర్‌వైజర్లు మొత్తంగా 96 మంది ఉన్నారు. వీరు గురువారం విధుల్లో చేరారు. సీడీపీవోల బదిలీలు కూడా మరో రెండు రోజుల్లో ఉంటాయని సమాచారం.

ఆస్పత్రికి ఫ్యాన్లు, లైట్లు అందజేత

దమ్మపేట, జూలై 25: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి ఫ్యాన్లు, లైట్లను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం అందించారు. వీటిని సిబ్బంది గురువారం ఏర్పాటు చేశారు. ఆయనకు ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

చండ్రుగొండ ఎంపీవోగా ఖాన్

చండ్రుగొండ, జూలై 25: చండ్రుగొండ ఎంపీవోగా పఠాన్ మోహినుద్దీన్ ఖాన్ గురువారం ఎంపీడీవో అశోక్‌ను కలిసి విధుల్లో చేరారు. ఆయనకు పంచాయతీల కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కిన్నెరసాని నుంచి నీరు విడుదల

పాల్వంచ రూరల్, జూలై 25: కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి గురువారం రాత్రి 5,000క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. ఉదయం ఇన్‌ఫ్లో 1300క్యూసెక్కులు, నీటి మట్టం 402.2 అడుగులు ఉంది. సాయంత్రానికి ఇన్‌ఫ్లో 2200 క్యూసెక్కులకు, నీటి మట్టం 402.8 అడుగులకు పెరిగింది. పూర్తిస్థాయి నీటి మట్టం 407అడుగులు. 5,000క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందజేత

దమ్మపేట, జూలై 25: న్యాయవాదులకు హెల్త్ కార్డులను దమ్మపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రామారావు గురువారం అందజేశారు. కోర్టులో జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం సతీష్ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, పాల్వంచ బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని కొంపెల్లి రమాదేవి, W/o: యల్లేశ్వరావు, వయస్సు : 30 సం||లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 6-2-24, సీతారాంపట్నం, పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన సీతారాంపట్నం యందు గల ఇ.నెం. 6-2-24 (పార్ట్) (Assessment No. 1108011424) దాఖలా ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలం మొత్తం వైశాల్యం. 140.32 చ||గ|| / 117.32 చ||మీ|| స్థలంలో నిర్మితమైన ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి వైశాల్యం. 312.00 చ||అ|| మరియు RCC L/B కట్టుబడిన వైశాల్యం. 35.00 చ||అ||, డాక్యుమెంట్ నెం. : 1136/2024 గల సదరు ఆస్తికి హద్దులు : తూర్పు : డ్రైనేజి, పడమర : మున్సిపల్ రోడ్, ఉత్తరం : వీరబోయిన ఉప్పమ్మ గారి ఇల్లు (ఇ.నెం. 6-2-27), దక్షిణం : మిరియాల రామకృష్ణ గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం. సెల్ : 9849246278

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd,**KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that Smt.**NAGABATHINI RANI PADMAVATHI** W/o.Pullaiah, Aged : 55Years, **R/o.** H.No. 8-1-219, Khanapuram Haveli Rural, Khammam Rural mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant house site bearing Plot No.358 to an extent of 145 Sq.yards or 121.8 Sq. meters bearing Sy.No.194,172/అ, 86, 195, 172/ఆ, 173 from and out of the Total Extent of Ac.**19-20** Guntas,situated at Meenakshi Nagar, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District bounded by:**EAST:**(30'-0") 30 feet width propasal Road,**WEST:** (36'-0") 30 feet width propasal Road, **NORTH:** (31'-10")Vacant Place,**SOUTH :** (55'-4") Plot No.359.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :24.07.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

గూడు కూలింది.. గుండె ఆగింది

అశ్వారావుపేట రూరల్, జూలై 25: ఓ నిరుపేద వృద్ధుడి గూడు కూలింది. ఈ మనోవేదనతో అతడి గుండె ఆగింది. మండలంలోని గుమ్మడవల్లి గ్రామస్తుడు పసుపులేటి వెంకటేశ్వరావు(62) ఇల్లు, పెదవాగు వరద నీటి ప్రవాహంతో కూలింది. అతడిని కూతురు లక్ష్మి, బూర్గంపాడు మండలం పెదరాయిగూడెం గ్రామంలోని తన ఇంటికి తీసుకెళ్లింది. అతడికి బుధవారం గుండెపోటు రావడంతో కూతురు, ఆమె కుటుంబీకులు కలిసి భద్రాచలం ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అతడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారులు ఉన్నారు. ఇల్లు కూలిందన్న మనోవేదనతోనే గుండెపోటు వచ్చి ఉంటుందని భావిస్తున్నట్లు కుటుంబీకులు చెప్పారు.

కేసు నమోదు

దుమ్ముగూడెం, జూలై 25: వివాహితను వేధించిన భర్త, అత్తమామలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేగుబల్లి గ్రామానికి చెందిన బుల్ల భవాని తన భర్త నవీన్, అత్తమామలు పెళ్లి అయిన దగ్గర నుంచి తనను వేధిస్తున్నారని, రెండు సంవత్సరాల నుంచి తను తన తల్లి ఇంటి వందనే ఉంటున్నానని అన్నారు. తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని, తనను పట్టించుకోకుండా మానసికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

గేదె దాడిలో ఐదుగురికి గాయాలు

టేకులపల్లి, జూలై 25: రోడ్డు పక్కన పొలంలో పనులు చేస్తున్న ఐదుగురిపై గేదె దాడి చేసి గాయపరిచింది. ఆ క్షతగాత్రులు తెలిపిన వివరాలు.. మండలంలోని బీమ్‌సింగ్ తండా గ్రామంలోగల ఏ-కాలనీ తండా శ్మశాన వాటిక దగ్గరలో ఉన్న పొలంలో కొందరు గురువారం పనుల్లో నిమగ్నమై ఉన్నారు. మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో ఎక్కడి నుంచో ఓ గేదె వచ్చింది. వచ్చీ రావడంతోనే అక్కడున్న వారిపై దాడి చేసింది. ధరావత్ లక్ష్మా ముక్కుకు తీవ్ర గాయమైంది. ధరావత్ చందుకు ఎడమ చేయి విరిగింది. గుగులోత్ నంకు, గుగులోత్ రాధ, నంద్య (కోక్యాతండా) స్వల్పంగా గాయపడ్డారు. వీరిని 108 సిబ్బంది ఆస్పత్రిలో చేర్పించారు.

గుర్తు తెలియని మృతదేహం

దమ్మపేట, జూలై 25: మండలంలోని గున్నేపల్లి అడవిలో కుళ్లిన స్థితిలో పురుషుడి మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి పరిశీలించారు. అతడి వయసు సుమారు 30ఏళ్లు పైబడి ఉంటుందని ఆయన తెలిపారు.

ఆటోను ఢీకొన్న కారు

ఇద్దరికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం

మణుగూరు టౌన్, జూలై 25: మద్యం తాగి కారు నడిపి ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారిన ఘటన మణుగూరులోని కూనవరంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విప్పలసింగారానికి చెందిన బూర్గుల కృష్ణ సింగరేణి ఉద్యోగి మద్యం సేవించి కూనవరం మీదుగా సంతకు కుటుంబ సభ్యులతో కారులో వెళ్తూ.. మణుగూరులోని మహాలక్ష్మి ఓబీ కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న మట్టా నవీన్ తన భార్య పూజిత పది నెలల చిన్నారితో కలిసి పీవీకాలనీలోని పార్క్‌కు ఆటోలో వెళ్తుండగా కూనవరం పంచాయతీ సమీపంలో వెనుక నుంచి కారుతో ఢీ కొట్టి పరారయ్యాడు. ఈ సంఘటనలో ఆటోలో పల్టీకొట్టి దగ్గరలో నిలిపి ఉంచిన మరో ఆటోను ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న నవీన్ చేతికి, పూజిత వెన్నుముక, చిన్నారి తలకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను 100 పడకల ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై మేడ ప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని పరారైన కారుడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కారును స్వాధీనం చేసుకున్నారు. కాగా పూజిత పరిస్థితి విషమంగా ఉండటంతో కొత్తగూడెం తరలించారు.

రాయల చంద్రశేఖర్‌కు నివాళి

అశ్వారావుపేట రూరల్, జూలై 25: సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) నేత రాయల చంద్రశేఖర్ సంతాప సభ గురువారం మండలంలోని నందిపాడు గ్రామంలో జరిగింది. పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కారం మల్లేష్, బాడిస లక్ష్మణరావు, ధర్ముల శ్రీరాములు, గొంది లక్ష్మణరావు, కుంజా అర్జున్, పండ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

భద్రాచలం, జూలై 25: పట్టణంలోని గొల్ల బజార్‌లో నివాసముంటున్న ముదిగొండ జస్వంత్ మహబూబాబాద్‌లోని జేఎన్‌టీయూ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సీఎస్‌సీలో సీటు సాధించాడు. మదర్ థెరి స్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నిర్వాహకులు కొప్పుల మురళి దాతల సహకారంతో రూ. 17వేలు సేకరించి, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు.